క్లుప్తంగా...

అంబేడ్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న రైతు బంధు మండల కోఆర్డినేటర్ అంజిరెడ్డి

ఘట్‌కేసర్: అంబేడ్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశంలోని సబ్బండ వర్గాల ఆశాజ్యోతి అని రైతుబంధు మండల కోఆర్డినేటర్ కొంతం అంజిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల సమర్పించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేడ్కర్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి యువత ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో దాసు, బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



కీసర: శ్రీరామలింగేశ్వర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆదివారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పాల్గొని విద్యార్థులకు నోట్ పుస్తకాలతో పాటు మెరిట్ అవార్డులు అందజేశారు.

సంస్కృతి టౌన్‌షిప్ ముసాయిదా బడ్జెట్ ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న టౌన్‌షిప్ అధ్యక్షుడు హరిప్రసాదరావు

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక ముసాయిదా బడ్జెట్‌ను ఆదివారం జరిగిన సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాదరావు మాట్లాడుతూ.. 2023–24 వార్షిక బడ్జెట్‌తో పాటు 2022–23వ సంవత్సరపు ఆర్థిక నివేదికకు సభ్యులు పచ్చజెండా ఊపారన్నారు.

మణిపూర్ హింసకు నిరసనగా శాంతి ర్యాలీ




ఘట్‌కేసర్: మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను నిరసిస్తు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. నారాయణ గార్డెన్ నుంచి బైపాస్ రోడ్డు చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ర్యాలీలో కోఆప్షన్ సభ్యురాలు అరుణ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సుష్మాస్వరాజ్‌కు నివాళి



మేడ్చల్: బీజేపీ నేత సుష్మాస్వరాజ్ వర్ధంతిని మేడ్చల్ లో బీజేపీ నాయకులు నిర్వహించి నివాళులు అర్పించారు. వాజ్‌పేయి విగ్రహం వద్ద సుష్మస్వరాజ్ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిప్రేందాస్ పాల్గొన్నారు.

వినాయక మండపం ఏర్పాటు



ఘట్‌కేసర్: చౌదరిగూడ విజయ సాయినగర్‌లో వైఎస్సార్ ట్రస్ట్ ఆధర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ట్రస్ట్ చైర్మన్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు సుధాకర్, కాలనీ అధ్యక్షుడు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పండగలా ప్రారంభోత్సవం

మల్కాజిగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ బీజేపీ ఇంచార్జి మురళీధర్‌రావు

గౌతంనగర్: అమృత్ భారత్ పథకంలో భాగంగా మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం పండగ వాతవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 27.6 కోట్ల నిధులతో చేపట్టవల్సిన పనులకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో భాగంగా స్టేషన్‌లో లిఫ్టులు, ఎక్స్‌లేటర్‌లు, పరిసరాల పరిశుభ్రత, రోడ్ల వెడల్పు తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. కార్యక్రమానికి పార్టీలకతీతంగా పలువురు నాయకులు హాజరయ్యారు. ఇటీవల రైల్వే పాఠశాల, కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ తదితర పోటీలలో విజేతలుగా నిలిసిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో మధ్యప్రదేశ్ బీజేపీ ఇచార్జి మురళీధర్‌రావు, డీఆర్‌యూసీసీ సభ్యులు నూర్ అహ్మద్, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్, కార్పొరేటర్‌లు మేకల సునీతయాదవ్, శ్రవణ్‌కుమార్, రాజ్యలక్ష్మీ, ప్రేమ్ కుమార్, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి

ఘట్‌కేసర్: విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకుంటే విజయం వరిస్తుందని అనురాగ్ యూనివర్సిటీ (ఏయూ) చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని అన్నారు. అనురాగ్ యూనివర్సిటీలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానం ఇస్తున్నామని, మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. యూనివర్సిటీ చాన్స్‌లర్ యూబీ దేశాయ్, వైస్ చాన్స్‌లర్ రామచంద్రం పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ మార్కెట్ లైన్‌లో గల అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉడుత సంతోష్, ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ నవీన్‌కుమార్, కోశాధికారిగా బోగ సంతోష్ నియమితులయ్యారు.

మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై నిరసన



నిరసన తెలుపుతున్న క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

కీసర: మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం రాంపల్లి చౌరస్తాలో నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మణిపూర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, ఎస్‌సీడబ్ల్యూఏ కమిటీ సభ్యులు డాక్టర్ జయరాజు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: సామాజిక బావనతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో జీనియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, రంగు ప్రసాద్‌గౌడ్, దూసరి నవీన్‌గౌడ్, సాయికుమార్, మల్లేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్కాజిగిరి: ఓపెన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వెస్ట్ శ్రీకృష్ణానగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్‌రావు ప్రారంభించారు. మురళీధర్‌రావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వలన పేద,మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

అల్వాల్: ఇటీవల నగర వ్యాప్తంగా పింక్ ఐ (కండ్లు) లక్షణాలతో బాధపడుతున్న చిన్నారులకు ఆదివారం యాప్రాల్‌కు చెందిన లక్ష్మీనారాయణ ఆసుపత్రి నిర్వాహకులు ఉచితంగా బ్లాక్ కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్. ధనలక్ష్మీ, డాక్టర్ సత్యనారాయణబాబు తదితరులు ఉన్నారు.

నేరేడ్‌మెట్‌లో క్రైస్తవుల భారీ ర్యాలీ

అల్వాల్: గత కొంతకాలంగా మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడిపై నిరసిస్తూ ఆదివారం నేరేడ్‌మెట్ చౌరస్తా నుండి ఇసీఐఎల్ చౌరస్తా వరకు క్రైస్తవ మతపెద్దలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్ చర్చ్ అధ్యక్షులు దయాసాగర్, జాన్ జోసన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మల్కాజిగిరి వాసులు



గౌతంనగర్: కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి, గౌతంనగర్ లకు చెందిన పలువురు నేతలు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కన్నెమళ్ళ నాగరాజు, బి. సురేష్‌కుమార్‌సింగ్, ఎం. మల్యాద్రి, బి. బాలరాజుయాదవ్, డి. మురళీ, బొజ్జ రవి, కటికల సుశీల లక్ష్మీ, ఉల్లంఘాల రేణుక, ప్రవీణ్‌సింగ్ ఉన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

బోడుప్పల్: విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెరిమని కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ దశ నుంచి ఎన్నికలు నిర్వహించి విద్యార్థులను నాయకులు ఎన్నుకోవడం వల్ల చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటారన్నారు. పాఠశాల రీజనల్ టెక్నికల్ డైరెక్టర్ ఆపరేషన్స్ కౌషిక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నళిని జయ పాల్గొన్నారు.

ఉప్పల్‌తో గద్దర్‌కు అనుబంధం

ఉప్పల్: ఉప్పల్‌కు గద్దర్‌కు విడదీయలేని అనుబంధం ఉంది. ఉప్పల్ భగాయత్ భూములకోసం వందలాది మంది రైతులు చేస్తున్న దీక్షకు గద్దర్ హాజరై రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశారని ఉప్పల్ భగాయత్ రైతు సంఘం నేతలు గద్దర్ లేడన్న వార్త విని విచారం వ్యక్తం చే సారు. రైతులకు మద్దతుగా వచ్చిన గద్దర్ అదే గడ్డి భూముల్లో మోకాళ్లపై నిలబడి పాడిన పాటను పదే పదే గుర్తుకు చేసుకున్నారు. ఆకుల మహేందర్ నేతృత్వంలో నిర్వహించిన రైతుల ఉద్యమానికి గద్దర్ హాజరైనారు.



ఘనంగా బోనాల పండగ

మేడ్చల్: పట్టణంలోని వివిధ కాలనీలు, వార్డులలో బోనాల పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కిష్టాపూర్ నల్లపోచమ్మ ఆలయంలో, పెద్ద చెరువు కట్టపై కట్టమైసమ్మ ఆలయంలో, కోర్టు ఆవరణలోని ఆలయంలో భక్తులు ఆదివారం బోనాల పండగను జరుపుకున్నారు.అమ్మవార్లకు, గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి, తొట్టెలను, ఫలహారం బండ్లను ఊరేగించారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్ గణేష్‌తో కలిసి పూజలు చేశారు.

వెంకటాపూర్‌లో....

ఘట్‌కేసర్: వెంకటాపూర్‌లో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సర్పంచ్ గీతశ్రీనివాస్ ముదిరాజ్, ఎంపీటీసీ రామారావుముదిరాజ్, అమ్మవారిని దర్శించుకున్నారు.



అలరించిన కూచిపూడి నృత్యం



ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో కూచిపూడి నృత్యం అలరించింది. కృతి డాన్స్ ఆకాడమీ గరువు లలిత తిరునగరి శిష్య బృందం నిర్వహించిన నృత్యం ఆద్యంతం ప్రేక్షకులు అలరించింది. మూషిక వాహనం, బ్రహ్మాంజలి, వినరో బాగ్యం, దేవ దేవం భజే, జతీ స్వరం, రామాయణ శబ్దం, చంద్రచూడ, శుద్ధ బ్రహ్మ తదిత అంశాలలో నృత్యం చేసిన కళాకారులు అందరిని అశ్చర్య పరిచారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



మేడ్చల్: తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి మేడ్చల్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్, మున్సిపల్, వివిధ గ్రామాలలో కార్యాలయాల్లో జయశంకర్ చిత్రపటాలకు ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గౌడవెళ్లిలో. మేడ్చల్ లో బీజేపీ,బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు సార్ విగ్రహనికి పూమాలలు వేసి నివాళులు అర్పించారు.

మేడ్చల్ రూరల్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, నాయకులు

గెలిచాక కోర్టు భవనం నిర్మిస్తా : మంత్రి మల్లారెడ్డి



వినతి పత్రం అందజేస్తున్న న్యాయవాదులు

మేడ్చల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచాక మేడ్చల్ న్యాయస్థానానికి నూతన భవనం తీసువస్తానని మంత్రి మల్లారెడ్డి అన్నారు. న్యాయస్థానంలో నిర్వహించిన బోనాల పండుగలో ఆయన ఎమ్మెల్సీ కవితతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మేడ్చల్ న్యాయస్థానాలకు నూతన భవనం నిర్మించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మేడ్చల్ న్యాయస్థానాలకు భవనం కావాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో మాట్లాడి మంజూరు చేయించాలని మంత్రి మల్లారెడ్డి ని కోరగా ఆయన స్పందిస్తూ వచ్చే ఎన్నికలలో గెవలగానే నూతన భవనం తీసుకవస్తానని అన్నారు.

వైభవంగా బిట్స్ పిలానీ స్నాతకోత్సవం



బిట్స్ ఫిలానీ స్నాతకోత్సవంలో డీఎస్ఐఆర్ కార్యదర్శి, సీఎస్ఐఆర్ జనరల్ జనరల్ డాక్టర్ ఎస్.కళైసెల్వి తదితరులు

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని బిట్స్ ఫిలాని క్యాంపస్‌లో ఆదివారం 10వ స్నాతకోత్సవ పురస్కరించుకొని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీఎస్ఐఆర్ కార్యదర్శి, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.కళైసెల్వి, వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ రాంగోపాల్‌రావులు హాజరై విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో యువత ఉన్నత అవకాశాలను మలుచుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బిట్స్ ఫిలాని చాన్సిలర్ కుమార్ మంగళం బిర్లా, డైరెక్టర్ ప్రొఫెసర్ సుందరం పాల్గొన్నారు.

డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పల్లపు రవి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ 6వ డివిజన్ బీజేఆర్‌నగర్‌లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆదివారం కార్పొరేటర్ పల్లపు రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, ఉపేంద్ర, జనలక్ష్మీ, కళావతి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న రాగిడి



ఇంటి పై కప్పు నిర్మాణం చేసి ఖాజా బీకి అప్పగించిన కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి..

కుషాయిగూడ: ఆపదలో ఉన్న పేద కుటుంబానికి చేయూతనిందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల కురిసిన బారీ వర్షాలకు మీర్‌పేట్–హెచ్‌బీ కాలనీ డివిజన్, ఎన్‌టీఆర్‌నగర్ కాలనీకి చెందిన ఖాజా బీ అనే వృద్ధురాలి ఇంటి పైకప్పు శిథిలమై ఇళ్లంతా వర్షం నీటితో నిండిపోయింది. విషయం తెలిసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటానని హామి ఇచ్చారు. ఇచ్చిన హామి మేరకు రేకులతో ఇంటి పై కప్పు నిర్మాణం చేపట్టి ఆదివారం ఆమెకు అప్పగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపాక అంజయ్య, నరసింహారెడ్డి, లాజర్, రిజ్వాన్ పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఎల్ఆర్ ట్రస్టు



కుషాయిగూడ: ఆపదలో ఉన్న పేదలకు బీఎల్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన తోకల ఆనంద్ కుటుంబ సభ్యులను ఆదివారం ఆయన పరామర్శించారు. ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు వారికి పది వేల ఆర్థికసాయం అందజేశారు.